## క్లుప్తంగా

### సీపీని కలిసిన ఎస్సైలు



వరంగల్ క్రైం: కమిషనరేట్ పరిధిలోని చెన్నారావుపేట, వంగర పోలీస్‌స్టేషన్లలో ఎస్సైలుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాకేష్‌రెడ్డి, దివ్య సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

### ఆర్థికసాయం



శాయంపేట : మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన చిలకల రమ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు బోనపల్లి రఘుపతిరెడ్డి, పార్టీ కార్యకర్తలు, నెక్స్ జనరేషన్ యూత్ సభ్యులు సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రమ కుటుంబ సభ్యులకు రూ. 27వేల ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ కార్యకర్తలు మోరే రాజన్న, మోర శ్రీను, కురాలకుల రాజు, గంగాడ సుధాకర్‌రెడ్డి, బొడిగె కుమారస్వామి, కోసరి కట్టన్న, సంతోష్, అశోక్, లింగన్న, రమేష్, సంజీవయ్య, సాంబయ్య, రఘోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



శాయంపేట : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దరిచేరవని తహసీల్దార్ కల్వల సత్యనారాయణ అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన కార్యాలయం బోర్డు కనిపించకుండా చెట్లు పెరగగా ఇటీవల తహసీల్దార్‌గా సత్యనారాయణ బాధ్యతలు చేపట్టి కార్యాలయాన్ని ప్రక్షాళన చేశారు. సోమవారం గ్రామపంచాయతీ మల్టీపర్పస్ సిబ్బందితో కార్యాలయం ముందు పెరిగిన పిచ్చి మొక్కలను, కార్యాలయం బోర్డుకు అడ్డంగా ఉన్న చెట్లను, కార్యాలయం ప్రాంగణంలోని చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు పని కోసం వచ్చే రైతులకు, ప్రజలకు కార్యాలయాలు ఆహ్లాదకర వాతావరణంలో కనిపించేందుకు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పై శరత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

### వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



ఆత్మకూరు: మండలకేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం మూడో రోజు మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

### విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి



కమలాపూర్: మండలంలోని అంబాలలో గోపగాని రవికి చెందిన పాడి గేదె ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. బాధిత రైతు, గ్రామస్తుల కథనం ప్రకారం.. రవి తన పాడి గేదెను మేతకు తోలుకెళ్లి మేత మేసిన తర్వాత రాత్రి వేళ తిరిగి ఇంటికి తోలుకొస్తున్నాడు. ఈ క్రమంలో తన ఇంటి సమీపంలోకి రాగానే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుదాఘాతానికి గురైన పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.1.30 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. రవి కుటుంబానికి విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత కుటుంబీకులతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

నడికూడ : నివాళులర్పిస్తున్న తహసీల్దార్ నాగరాజు



కమలాపూర్ : కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ



ఐనవోలు : నివాళులర్పిస్తున్న సీఎంఓ రాధ



# కాళోజీ స్ఫూర్తితో ముందుకు సాగాలి

ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్ఫూర్తితో ప్రతీ ఒక్కరు ముందుకు సాగాలని పలువురు వక్తలు కొనియాడారు. కాళోజీ జయంతిని ఆత్మకూరు, ఎల్కతుర్తి, పరకాల, ఐనవోలు, నడికూడ, దామెర, కమలాపూర్, శాయంపేట, వేలేరు, ధర్మసాగర్ మండలాల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ యాస, భాష మాట్లాడి తన కవితలు, రచనల్లో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా చేశారన్నారు. అందుకే ఆయన పుట్టిన రోజైన సెప్టెంబర్ 9న తెలంగాణ మాండలిక భాష దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. – సాక్షి, నెట్‌వర్క్



ఎల్కతుర్తి : కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రెవెన్యూ అధికారులు



పరకాల : నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, అధ్యాపకులు



దామెర : డిస్నీల్యాండ్ పాఠశాలలో..



వేలేరు : నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ లక్ష్మీప్రసన్న



శాయంపేట : నివాళులర్పిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ

# రుణమాఫీకి రేషన్‌కార్డు లింక్ పెట్టొద్దు

ఐనవోలు: రైతులందరికి రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రేషన్ కార్డుకు రుణమాఫీకి లింక్ పెట్టొదని, రైతు భరోసా వెంటనే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ ర్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ రేషన్ కార్డు ప్రామాణికం కాకుండా పట్టా పాస్‌బుక్‌ను పరిగణలోకి తీసుకుని రుణాలను మాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఒకమాట వచ్చిన తర్వాత మరోమాట మాట్లాడుతూ రైతులను మోసం చేస్తుందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అధికారంలోకి రాకముందు ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పి వానాకాలం సీజన్ ముగుస్తున్నప్పటికీ రైతుభరోసా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రైతులకు అన్యాయం చేస్తే సీపీఎం పార్టీ చూస్తు ఊరుకోదని.. రైతులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం నాయబ్ తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మడిగ నాగరాజు, గుండెకారి బాబురావు, దీకొండ ఉప్పలయ్య, కొంకాల కవిత, గోపాల్‌రావు, చిన్న మహేందర్, ఎస్.శ్రీధర్, రాజిరెడ్డి, మోహన్‌రావు, మైబెల్లి, రాజేందర్, భిక్షపతి, కిషన్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న లింగయ్య

### వినియోగదారులందరూ మీటరు అమర్చుకోవాలి

ఐనవోలు: గృహవిద్యుత్‌ను వినియోగించుకుంటున్న ప్రతి వినియోగదారుడు మీటరు కలిగి ఉండాలని విద్యుత్ శాఖ ఏఈలు రమేష్, శివకుమార్‌లు సోమవారం ఓ ప్రకటనలో కోరారు. గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం సువర్ణ అవకాశాన్ని కల్పిస్తుందని తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న వారు రేషన్‌కార్డు, ఇంటి పన్ను రశీదు, ఆధార్‌కార్డుతో పాటు రూ.938లు చెల్లించి మీటర్‌ను పొందాలన్నారు. మీటరు పొందిన వినియోగదారుడు సెప్టెంబర్ 17 నుంచి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్‌ను పొందవచ్చని తెలిపారు. గ్రామానికి సంబంధించిన లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్‌మెన్‌లు మీ గ్రామానికి వచ్చినపుడు రూ.938 రుసుము చెల్లించి రశీదు పొంది మీటర్‌ను బిగించుకోవాలని కోరారు.

# బీజేపీని ప్రజలు ఆదరించాలి



సభ్యత్వ నమోదు చేయిస్తున్న రాజేంద్రప్రసాద్

ఐనవోలు: బీజేపీని మండల ప్రజలు ఆదరించాలని పార్టీ మండల అధ్యక్షుడు అడ్డగట్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదును శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ పొన్నాల రాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ బీజేపీని ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా నిలపాల్సిన బాధ్యత ప్రతి శక్తి కేంద్రం ఇన్‌చార్జ్‌పై ఆధారపడి ఉందన్నారు. మండలంలోని ప్రతి బూత్ నుంచి 200 మందికి తగ్గకుండా సభ్యత్వ నమోదు చేయాలని, అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెండ్లి తిరుపతి, బూత్ అధ్యక్షుడు గోనె రమణ, కొట్టం రాజు, సీర రాజారాం, అనుముల ఆగారెడ్డి, పెండ్లి ప్రవీణ్, ప్రశాంత్, శంకర్, పాక కుమారస్వామి, నాగరాజు రాజ్‌కుమార్, రాంగోపాల్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

### తహసీల్దార్‌ను కలిసిన రేషన్ డీలర్లు



తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రేషన్ డీలర్లు

శాయంపేట : తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కల్వల సత్యనారాయణను సోమవారం రేషన్‌డీలర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా అందించే రేషన్ బియ్యాన్ని ఆహారభద్రత కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో డిప్యూటీ తహసీల్దార్ ప్రభావతి, మండల రెవెన్యూ గిర్దావర్ శరత్‌కుమార్, ఆర్‌ఐ రమేష్, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామల మల్లయ్య, రేషన్ డీలర్లు ఉన్నారు.

# వర్షానికి కూలిన ఇళ్లు

శాయంపేట : ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని గొట్టిముక్కల సరోజన, నడిగొట్టు సాంబయ్య ఇళ్లు పాక్షికంగా కూలిపోయాయి. సరోజన భర్త సమ్మయ్య గత 15 ఏళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఇద్దరు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. సరోజన ఒక్కతే ఇంట్లో నివసిస్తుండగా గత ఏడాది కురిసిన వర్షాలకు ఇల్లు గోడలు పూర్తిగా కూలిపోయాయి. దీంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి రత్నాకర్ శిథిలావస్థకు చెందిన ఇంట్లో ఉండవద్దని చెప్పడంతో ఆమె అద్దె ఇంట్లో నివసిస్తుంది. ఇటీవల కురిసిన వర్షాలకు ఇల్లు పూర్తిగా కూలిపోయిందని అద్దె కట్టే పరిస్థితిలో లేనని తమకు ప్రభుత్వం నుంచి డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని సరోజన వేడుకుంది. అలాగే శాయంపేటకు చెందిన నడిగొట్టు సాంబయ్య ఇల్లు శనివారం రాత్రి కూలిపోయింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఎమ్మార్పై శరత్‌కుమార్ కూలిన ఇళ్లను సందర్శించి పరిశీలించారు.



కూలిన ఇంటిని పరిశీలిస్తున్న శరత్‌కుమార్

### గుండెపోటుతో జర్నలిస్టు మృతి

ఎల్కతుర్తి: మండలంలోని చింతలపల్లికి చెందిన జర్నలిస్టు హింగె అశోక్(49) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. అశోక్‌కు గుండెనొప్పి రాగా చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుడి బంధుమిత్రులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

### హైకోర్టు తీర్పు హర్షణీయం

వేలేరు : బీఆర్‌ఎస్ పార్టీలో గెలిచి అధికార కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమని బీఆర్‌ఎస్ మండల నాయకుడు కొయ్యడ మహేందర్ అన్నారు. సోమవారం మాట్లాడుతూ పార్టీ మారిన ముగ్గురిపై కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు స్పీకర్ అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు.

### చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

దామెర: మహిళలు చట్టాలపై అవగాహన కగిలి ఉండాలని సఖీ సంస్థ కౌన్సిలర్ శ్రీదేవి అన్నారు. మండలంలోని కోగిల్వాయిలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహహింస, లైంగిక వేధింపులకు గురవుతున్న మహిళలు సఖి సంస్థ ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేధింపులు, అత్యాచారాలు, వివక్షతకు గురవుతున్న మహిళలు181 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా 08702452112 నంబర్‌కు కాల్‌చేసి సాయం పొందాలని సూచించారు. కార్యక్రమంలో కేస్ వర్కర్ హరిత, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సఖి ప్రతినిధులు

# అడుగేస్తే బురద



బురదమయంగా ఆర్టీసీ బస్టాండ్

- అవస్థలు పడుతున్న జనం
- ఎంఆర్‌సీ భవనం ఎదుట నిలిచిన నీరు
- బస్టాండ్‌లో అదే పరిస్థితి

ఆత్మకూరు: విస్తారంగా కురుస్తున్న వర్షాలతో ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్, పాఠశాలల మైదానాలు బురదతో కూరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక విద్యావనరుల కేంద్రం(ఎంఆర్‌సీ) భవనం ఎదుట వర్షపు నీరు, బురద నిలవడంతో సందర్శకులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఉంటుంది. వేసవిలో ఈ ప్రదేశాన్ని ఎత్తు చేస్తే నీరు నిల్వ ఉండకుండా ఉండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎంఆర్‌సీ భవనానికి నిత్యం ఉద్యోగులు, ఉపాధ్యాయులు పనుల మీద రాకపోకలు సాగిస్తుంటారు. నీరు నిల్వ ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ భవనం పక్కనే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉంది. దోమలు వ్యాప్తిచెందడంతో విద్యార్థులు కూడా ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయి. అలాగే మండలకేంద్రంలోని కొత్తబస్టాండ్ ఆవరణ మొత్తం బురదమయంగా మారింది. దీంతో ప్రయాణికులు బస్టాండ్‌లో అడుగుపెట్టలేని పరిస్థితి ఉంది. బురదగా ఉండడంతో బస్సులు కూడా బస్టాండ్‌లోకి రావడం లేదు. ప్రయాణికులు రోడ్డుపైనే వర్షంలో వేచి చూడాల్సి వస్తుంది. ఆర్టీసీ అధికారులు ఇక్కడ బురద కాకుండా చూడాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రభుత్వ పాఠశాలల ఆవరణ, కార్యాలయాల ఆవరణలో వర్షపు నీరు నిలవడంతో అపరిశుభ్రంగా ఉన్నాయి. ప్రభుత్వ సముదాయాలు, కార్యాలయ ప్రాంగణాలు, ఆత్మకూరు గ్రామ ప్రకృతివనానికి వెళ్లే దారి బురద, వర్షపు నీరు నిల్వ ఉండడంతో పరిసరాల్లో దోమలు విస్తరించి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. వర్షాలు తగ్గగానే సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.



ఎంఆర్‌సీ భవనం ఎదుట నిలిచిన వర్షపు నీరు

# ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

వేలేరు : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం గౌరిశెట్టి రాజన్నను ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పురుషోత్తం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. గత ఏడాది పదో తరగతిలో టాపర్స్ అయిన పల్లా సాహిత్య, సాహితీలను ప్రముఖ వ్యాపారవేత్త గౌరిశెట్టి వెంకటేశ్వర్లు వెండి నాణేలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యం సంఘం నాయకులు మాట్లాడుతూ హెచ్‌ఎం రాజన్నకు రాష్ట్రస్థాయిలో అవార్డు రావడం వైశ్యులకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో దొడ్డ ఈశ్వరయ్య, కుమారస్వామి, వేణు, రవీందర్, జ్ఞానేశ్వర్, రాజు, ముక్తీశ్వర్, రాజశేఖర్, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌ఎం రాజన్నను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

# ప్రమాదకరంగా గుంతలు

కమలాపూర్ : మండల కేంద్రం నుంచి బావుపేట మీదుగా హనుమకొండకు వెళ్లే ప్రధాన మార్గంలో కమలాపూర్ బస్టాండ్ నుంచి పనగట్ల వరకు పలు చోట్ల నడిరోడ్డుపై గుంతలు ప్రమాదకరంగా మా రాయి. ఇక కమలాపూర్ నుంచి దేశరాజుపల్లికి వెళ్లే మార్గంలో పనగట్ల సమీపంలోని మలుపు వద్ద ఏర్పడ్డ పెద్ద గుంత అత్యంత ప్రమాదకరంగా ఉంది. ఆయా మార్గాల్లో ప్రయాణిస్తున్న పలువురు వాహనదారులు ఆ గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చివేసి ప్రమాదాలను అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



దేశరాజుపల్లి మలుపు వద్ద ప్రమాదకరంగా గుంత



బస్టాండ్ ప్రాంతంలో..

## అటెన్షన్ ప్లీజ్

# నడిరోడ్డుపై వికృత చేష్టలు



వాడలలో మూడు బాటలకే పరిమితమైన దింపిపోసుడు (క్షుద్ర పూజలు) నేడు ప్రధాన రహదారులపైకి చేరుకున్నాయి. ప్రధాన రహదారులపై గుర్తుతెలియని వ్యక్తులు నల్ల, ఎర్రని దుస్తులు లేదా కవర్లతో క్షుద్ర పూజల పేరిట వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. ప్రధానంగా వెల్లంపల్లి రోడ్డులోని పెట్రోల్‌బంక్ సమీపంలోని యూటర్న్ వద్దనే ప్రధాన రహదారిపై పెట్టడంతో గమనించకుండా వెళ్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. – పరకాల

ప్రశ్నించాల్సిన అధికారి పేరు : క్రాంతికుమార్, పరకాల సీఐ
ఫోన్‌నంబర్ : 87126 85224